**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 09 నవంబరు, 2022.**

## అరెస్టులకు ఖండన

విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటుకు అప్పగించకూడదని ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన బైక్‌ర్యాలీని అడ్డుకొని 200 మందిని అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. విశాఖ స్టీలు ప్రైవేటీకరణను బిజెపి మినహా అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. అయినా కార్మికులను నిర్బంధించడం వైసిపి రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.

ఆంధ్రప్రదేశ్‌కు తలమానికమైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకూడదని 635 రోజుల నుండి కార్మికులు ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే ఈ రోజు విశాఖలోని కూర్మన్నపాలెం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ప్రశాంతంగా బైక్ ర్యాలీ చేస్తుండగా పోలీసులు అడ్డుకుని 200 మందిని అరెస్టు చేయడం అన్యాయం. నిన్నటి వరకు ర్యాలీకి అనుమతినిచ్చి నేడు క్యాన్సిల్ చేయడం అప్రజాస్వామికం. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా కార్మికుల పక్షాన విశాఖ ఉక్కుపై ప్రకటన చేయించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావల్సింది పోయి కేంద్రానికి వత్తాసు పలకడం గర్హనీయం. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి నిర్బంధానికి పూనుకోవడం సరైందికాదు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను గుర్తెరిగి విశాఖ స్టీల్‌ప్లాంటును రక్షించేందుకు కార్మికులకు అండగా నిలవాలని, ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కు తీసుకునేలా ఈ పర్యటన సందర్భంగా ప్రధానిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి